క్లుప్తంగా

కైంకర్య మందిరం ప్రారంభం


కైంకర్య మందిరాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గం: తాలూకా బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో కోట వీధిలో వెలిసిన భవానీ శంకర స్వామి దేవాలయ పూజా కైంకర్య మందిర ప్రారంభోత్సవం వైభవంగా జరిగింది. ఏపీ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొనూరు సతీష్‌శర్మ, కోశాధికారి ఏట మనోహర, రాష్ట్ర అధికార ప్రతినిధి జీజు రాజశేఖర్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు పీవీ ప్రసాద్ రావుల చేతుల మీదుగా మందిరాన్ని ప్రారంభించారు.

23న మెగా రక్తదాన శిబిరం

రాయదుర్గం రూరల్: జాతీయ సేవా పథక దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలోని కేటీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 23న మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ రఘురామమూర్తి తెలిపారు. 18 సంవత్సరాలు నిండి 45 కేజీలకు పైగా శారీరక బరువు ఉండి, ఆరోగ్యవంతులైన యువతీ యువకులు రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు. విజయవంతం చేయాలని ఆయన కోరారు.

అభ్యంతరాలుంటే తెలపండి


మాట్లాడుతున్న ఈఆర్‌ఓ కేశవనాయుడు

రాయదుర్గం రూరల్: నియోజకవర్గ వ్యాప్తంగా కొన్ని చోట్ల చేసిన పోలింగ్ కేంద్రాల మార్పుపై అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని ఎలక్టోరల్ రిటర్నింగ్ అధికారి కేశవనాయుడు అఖిల పక్ష నాయకులకు తెలియజేశారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో బుధవారం ఆయన అధ్యక్షతన అన్ని మండలాల తహసీల్దార్లు, అఖిలపక్ష పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. మార్పు చేసిన పోలింగ్ కేంద్రాలు వివరాలు తెలియజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి గౌని ఉపేంద్ర రెడ్డి, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మాధవరెడ్డి, రెండవ వార్డు ఇంచార్జి సోడా శివ, 4వ వార్డు కౌన్సిలర్ శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న ముగ్గుల పోటీలు


ప్రథమ బహుమతి దక్కించుకున్న ముగ్గు

కూడేరు: మండల కేంద్రంలోని కలగళ్ల రోడ్డు క్రాస్‌లో ఫ్రెండ్స్ వినాయక ఉత్సవ సమితి ఆధ్వర్యంలో బుధవారం వినాయక మండపం వద్ద ముగ్గుల పోటీలు నిర్వహించారు. అధిక సంఖ్యలో తరలివచ్చిన మహిళలు వివిధ రకాల ముగ్గులువేశారు. శారద అనే మహిళ నవధాన్యాలతో వేసిన వినాయక ముగ్గు ప్రథమ బహుమతి దక్కించుకుంది. ద్వితీయ, తృతీయ, నాల్గవ, ఐదవ విజేతలుగా లక్ష్మీ, తులసి, శివలక్ష్మి, ఆకాంక్ష నిలిచారు. వారికి నిర్వాహకులు బుర్రా ఎర్రిస్వామి, శివ తదితరులు బహుమతులు అందజేశారు.

ఏఎస్ రావు సేవలు ఆదర్శప్రాయం


మాట్లాడుతున్న హెచ్‌ఎం విశ్వనాథ్

కళ్యాణదుర్గం: శాస్త్రవేత్త, మానవతావాది అయ్యావారి సాంబశివరావు జయంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. దొడగట్ట ప్రాథమికోన్నత పాఠశాలలో హెచ్‌ఎం విశ్వనాథ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ముందుగా ఏఎస్ రావు చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ హైదరాబాద్‌లో ఈసీఐఎల్‌ను స్థాపించి మనదేశం ఎలక్ట్రానిక్ రంగంలో ముందుకెళ్లేలా ఏఎస్ రావు కృషి చేశారన్నారు. టీచర్లు రాజన్న, చంద్రశేఖర్ రెడ్డి , రవికిరణ్, విజయ్ కృష్ణ, నాగలత, చంద్రశేఖర్, రాజన్న, విద్యార్థులు పాల్గొన్నారు.

అందుబాటులో విత్తనాలు

కళ్యాణదుర్గం రూరల్: పట్టణంలోని కృషి విజ్ఞాన కేంద్రంలో పప్పుశనగలోని నూతన వంగడం నంద్యాల గ్రామ్ 776 రకం విత్తనం, జీవన ఎరువులు అయిన ట్రైకోడెర్మ విరిడి సూడోమోనాస్ పౌడర్, ద్రవ రూపంలో అందుబాటులో ఉన్నాయని కృషి విజ్ఞాన కేంద్ర సమన్వయకర్త రాధాకుమారి తెలిపారు. కొత్త రకం శనగ రకం 90–105 రోజులు పంట కాలం ఉంటుందన్నారు. ఎకరాకు వర్షాధారంగా అయితే 8 నుంచి 10 క్వింటాళ్ల దిగుబడి వస్తుందని పేర్కొన్నారు. క్వింటా విత్తనం ధర రూ.9,500 అని కావాల్సిన రైతులు 7702544492, 949123885 సెల్ నంబర్లను సంప్రదించాలని సూచించారు.

బై బై.. వినాయక


కూడేరు: నిమజ్జనానికి తరలుతున్న వినాయకుడు


వినాయక విగ్రహాలను నిమజ్జనానికి తరలిస్తున్న దృశ్యం


వజ్రకరూరు: విగ్రహాలను నిమజ్జనానికి తరలిస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గం, రాయదుర్గం, ఉరవకొండ నియోజకవర్గాల్లో బుధవారం వినాయక విగ్రహాలు గంగ ఒడికి చేరాయి. మూడ్రోజుల పాటు వినాయకులకు ప్రత్యేక పూజలు నిర్వహించిన భక్తులు గణేశుడిని నిమజ్జనానికి తరలించారు. గ్రామాలు, పట్టణాల్లో వినాయకుడి విగ్రహాలను ట్రాక్టర్లలో ఉంచి పురవీధుల్లో ఊరేగించారు. యువత, పిల్లలు ఉత్సాహంగా రంగులు చల్లుకుంటూ సందడి చేశారు. అంతకుముందు మంటపాల వద్ద అన్నదానం చేశారు. పెన్నహోబిలం సమీపంలోని పెన్నానది, నింబగల్లు వద్ద ఉన్న హెచ్చెల్సీ, ఉరవకొండ సమీపంలోని హంద్రీనీవాలో విగ్రహాలను నిమజ్జనం చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా సీఐ శేఖర్, సిబ్బందిలో కలసి చర్యలు చేపట్టారు. అలాగే గుమ్మఘట్టలో బీటీపీ డ్యాంలో వినాయకులను నిమజ్జనం చేశారు. పలుచోట్ల వినాయకుడి ప్రసాదం (లడ్డూ) వేలం నిర్వహించారు. పలువురు పోటాపోటీగా వేలం పాటి లడ్డూను దక్కించుకున్నారు.
– సాక్షినెట్‌వర్క్:


బెళుగుప్ప: వినాయకుడి లడ్డూ ప్రసాదాన్ని వేలం వేస్తున్న దృశ్యం


కంబదూరు: నిమజ్జన కార్యక్రమంలో పాల్గొన్న యువకులు


ఉరవకొండలో యువత సందడి


ఉరవకొండ: పాతపేటలో పూజలు నిర్వహిస్తున్న కమిటీ సభ్యులు





గెనిగెర శివారులో పూజలు,ఉద్దేహాళ్‌లో వినాయక విగ్రహాన్ని ఊరేగిస్తున్న దృశ్యం, దుద్దేకుంటలో వినాయకుడిని నిమజ్జనానికి తరలిస్తున్న యువత, నాగిరెడ్డిపల్లిలో నిమజ్జనానికి తరలుతున్న గణనాథుడు

పేదల అభ్యున్నతే సీఎం జగన్ లక్ష్యం

- ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి
- స్కిల్ స్కాంలో అడ్డంగా దొరకడంతోనే బాబుకు జైలు
- కాలవవి కళ్లబొల్లి మాటలు


నాగలాపురంలో సచివాలయాన్ని ప్రారంభించిన విప్ కాపు రామచంద్రారెడ్డి

రాయదుర్గం: పేద, అణగారిన వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పారదర్శక పాలన సాగిస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. బుధవారం డి హీరేహాళ్ మండలంలోని నాగలాపురంలో రూ. కోటితో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయం, ఆర్‌బీకే, రెండు అంగన్‌వాడీ, తిమ్మాలాపురంలో అంగన్‌వాడీ కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ప్రభుత్వ కార్యాలయాలను ప్రజల స్థిరాస్థిగా సీఎం జగన్ సొంతం చేశారన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఏపీలో మాత్రమే రూ.1.24 లక్షల కోట్లను నేరుగా ప్రజల ఖాతాలకు చేర్చిన ఏకైక ప్రభుత్వం వైఎస్సార్‌సీపీ అని కొనియాడారు. టీడీపీ పాలనలోనూ ఇవే నిధులు, అదే బడ్జెట్ అయినా చెప్పుకోవడానికి చంద్రబాబు ఒక్క మంచి పనైనా చేశాడా అంటూ ప్రశ్నించారు. మేలు కోరే జగన్ వెంట సైనికులుగా నిలవాలన్నారు. టీడీపీ అధ్యాయం పూర్తిగా ముగిసినట్టేనని పేర్కొన్నారు. దత్తపుత్రుడు పవన్, బాబు తోక మీడియా జాకీ పెట్టినా పైకి లేవలేని స్థితిలో ఉందన్నారు. స్కిల్ స్కాం లో రూ.371 కోట్లు అవినీతికి పాల్పడడంతోనే చంద్రబాబునాయుడు రాజమండ్రి కేంద్ర కారాగారంలో ఊచలు లెక్కపెడుతున్నాడన్నారు. తప్పుచేశాడు కాబట్టే జైలు పాలయ్యాడన్నారు. ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు కాలవ శ్రీనివాసులు తానేమీ తక్కువ కాదన్నట్టు మూడాకులు ఎక్కువే తిన్నాడని విప్ విరుచుకుపడ్డారు. ఇలాంటి ద్రోహులు చెప్పే కళ్లబొల్లి మాటలు నమ్మి తినే కూటిలో మట్టివేసుకోవద్దని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఎం.వన్నూర్ స్వామి, మార్కెట్‌యార్డ్ చైర్మన్ బోజరాజ్‌నాయక్, పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు రాళ్ల తిమ్మారెడ్డి, సర్పంచులు హనుమంతరెడ్డి, పరమేశ్వరప్ప, ఎంపీటీసీ రంగమ్మ, జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యుడు రవీంద్రానాథ్ రెడ్డి, మైనార్టీ నాయకుడు రహంతుల్లా, సర్పంచులు సుదర్శనరెడ్డి, మల్లికార్జున, శ్రీనివాసరెడ్డి, హనుమంతరెడ్డి, శ్రీరామిరెడ్డి, రుద్రేష్, రామాంజినేయులు, మల్లికార్జున, ఎంపీటీసీ శివలింగ, స్థానిక నాయకులు గన్నీగౌడ, అంజిరెడ్డి, మాజీ సర్పంచ్ రామనగౌడ, మాజీ ఎంపీటీసీ రామలింగప్ప, సందీప్‌పాటిల్, ఆనంద, బసవరాజు, ఎంపీడీఓ భాస్కర్‌బాబు, జేఈ లక్ష్మీనారాయణ, ఈఓఆర్డీ బలరామ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి అడుగులో ప్రజలకు మంచి చేస్తున్న ప్రభుత్వం

రాయదుర్గంటౌన్: ప్రతి అడుగులో ప్రజలకు వైఎస్సార్ సీపీ ప్రభుత్వం మంచి చేస్తోందని ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. గడపగడపకూ మన ప్రభుత్వం కింద మంజూరైన రూ.20 లక్షలతో బుధవారం పట్టణంలోని 29వ వార్డులో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా చైర్‌పర్సన్ కాపు భారతి, మున్సిపల్ చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప, వైఎస్సార్‌సీపీ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌని ఉపేంద్రరెడ్డి, కమిషనర్ దివాకర్‌రెడ్డి, వైస్ చైర్మన్లు శ్రీనివాసయాదవ్, వలిబాషా, ఏపీ హౌసింగ్ కార్పొరేషన్ డైరక్టర్ ఇల్లూరి శ్రీనివాసులు, వార్డు ఇన్‌చార్జ్ వైజాగ్ రిబ్కాలతో కలిసి సీసీ రోడ్డు నిర్మాణానికి పూజ చేసి పనులను లాంఛనంగా ప్రారంభించారు. రూ.3.60 కోట్ల నిధులు మంజూరు కాగా 54 పనులు ప్రారంభించి ఇప్పటికే 27 పూర్తి చేసినట్లు విప్ తెలిపారు. ప్రత్యేక గ్రాంటు కోసం ప్రభుత్వానికి విన్నవించామన్నారు. కాలవ శ్రీనివాసులు అండదండలతో అవినీతి, లంచాలకే పెద్దపీట వేసి ప్రజలను దోచుకుతిన్న చరిత్ర టీడీపీది అన్నారు. కార్యక్రమంలో మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ మేకల శ్రీనివాసులు, వైఎస్సార్‌సీపీ జిల్లా అధికార ప్రతినిధి మాధవరెడ్డి, కౌన్సిలర్లు పొరాళ్ల గోవిందరాజులు, గౌని లావణ్య, దేవరాజు, డిష్ గోవిందు, శ్రీనివాసరెడ్డి, కోఆప్షన్ సభ్యుడు నజీర్, కాంట్రాక్టర్ నేత్రపల్లి కాంతారెడ్డి, వార్డు ఇన్‌చార్జ్‌లు వైజాగ్ రవి, పొరాళ్ల శివకుమార్, అరవా శివప్ప, దివాకర్, బషీర్ అహ్మద్, గోరంట్ల సత్యనారాయణ, నిజాముద్దీన్, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్‌తో పేదలకు మేలు


చెక్కు అందజేస్తున్న కాపు భారతి

రాయదుర్గంటౌన్: పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి అండగా నిలుస్తోందని ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా చైర్‌పర్సన్ కాపు భారతి అన్నారు. ఏడాది క్రితం రోడ్డు ప్రమాదంలో తాడూరు గోపి మృతి చెందగా భార్య సుజాత సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్నారు. ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి చొరవతో రూ.2 లక్షల నిధులు మంజూరయ్యాయి. ఆ మేరకు చెక్కును కాపు భారతి బుధవారం 32వ వార్డులో మృతుడు గోపి భార్య సుజాత స్వగృహానికి వెళ్లి అందజేశారు. త్వరలో బీమా సొమ్ము మంజూరవుతుందని, ధైర్యంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీనివాసయాదవ్, వార్డు కౌన్సిలర్లు దేవరాజు, పొరాళ్ల గోవిందరాజులు, డిష్ గోవిందు, వార్డు ఇన్‌చార్జ్ గోరంట్ల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం

కణేకల్లు: సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు ఓ వరం లాంటిందని జిల్లా రెడ్‌క్రాస్ సొసైటీ చైర్‌పర్సన్ కాపు భారతి పేర్కొన్నారు. స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో బుధవారం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఆమె పంపిణీ చేశారు. కణేకల్లుకు చెందిన మోహన్‌రావుకు రూ.3 లక్షలు, బ్రహ్మసముద్రంకు చెందిన లలితమ్మకు రూ.85 వేలు, పర్వతమ్మకు రూ.60 వేల చెక్కును పంపిణీ చేశారు. మెరుగైన వైద్య చికిత్సల కోసం పేదలు లక్షలాది రూపాయలు ఖర్చుపెట్టుకొని ఉంటారని ఇలాంటి పరిస్థితిలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి మానవాత దృక్పథంతో సీఎం రిలీఫ్ ఫండ్‌ను మంజూరు చేసి ఆదుకొంటున్నారన్నారు. కార్యక్రమంలో ఈఓఆర్‌డీ గూడెన్న, వైస్ ఎంపీపీ లీలావతి, కణేకల్లు వైస్ సర్పంచు నబీషా, మార్కెట్‌యార్డు మాజీ వైస్ చైర్మన్ యంద్రకాయల వన్నూరప్ప, కణేకల్లు పట్టణ వైఎస్సార్‌సీపీ కన్వీనర్ టీ.కేశవరెడ్డి, మండల జేసీఎ కన్వీనర్ హనుమంతరావు, మాజీ పీఏసీఎస్ అధ్యక్షులు మారెంపల్లి మారెన్న, వెంకటేశ్వర్‌రెడ్డి, నాయకులు కెనిగుంట రామిరెడ్డి, మారెంపల్లి నాగరాజు, ప్రకాష్, మర్రేగౌడ్, సర్మస్, రఘు తదితరులు పాల్గొన్నారు.

పేదల ఆరోగ్య సంరక్షణే ధ్యేయం


గుమ్మఘట్ట: కలుగోడులో ఇంటి వద్దనే వైద్య పరీక్షలు చేస్తున్న వైద్య సిబ్బంది


బెళుగుప్ప: సర్వే వివరాలు తెలుసుకుంటున్న పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు

కూడేరు: పేదల ఆరోగ్యాన్ని కాపాడాలన్న లక్ష్యంతో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి శ్రీకారం చుట్టారని ఎంపీపీ నారాయణరెడ్డి పేర్కొన్నారు. బుధవారం కూడేరులోని సచివాలయంలో జగనన్న ఆరోగ్య సురక్ష సర్వేపై వలంటీర్లు, వైద్య సిబ్బందితో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ.. ప్రతి ఇంటికి వెళ్లి ఆరోగ్య వివరాలను సేకరించాలన్నారు. ఏవైనా సమస్యలుంటే యాప్‌లో నమోదు చేయాలని సూచించారు. అనారోగ్యంతో బాధపడుతున్న వారికి గ్రామ లేదా మండల లేదా జిల్లా స్థాయిలో వైద్య సేవలందుతాయన్నారు. అందరూ అంకిత భావంతో పని చేసి జగనన్న ఆరోగ్య సురక్షను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎంఎల్‌ఓ ధనుంజయ్య, పంచాయతీ కార్యదర్శులు రఘు, శివరంజిని, ఏఎస్ఎంలు, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రామచంద్రారెడ్డి, పార్టీ నేతలు గంగాధర్, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

బెళుగుప్ప: జగనన్న ఆరోగ్య సురక్షతో ఉచిత వైద్య సేవలు అందించే బృహత్తర కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందని వైఎస్సార్‌సీపీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు సీపీ వీరన్న, ఎంపీపీల సంఘం జిల్లా అధ్యక్షుడు పెద్దన్న పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలో జగనన్న ఆరోగ్య సురక్ష ఇంటింటా సర్వేను పార్టీ నాయకులు ప్రజా ప్రతినిధులతో కలసి పరిశీలించారు. జగననన్న ఆరోగ్య సురక్షను సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు సూచించారు. కార్యక్రమంలో వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ రామాంజనేయులు, బెళుగుప్ప సహకార సంఘం అధ్యక్షుడు శివలింగప్ప, జెడ్పీటీసీ మమత, పార్టీ మండల నాయకుడు త్రిలోక్‌రెడ్డి, మచ్చన్న, జేసీఎస్ కన్వీనర్ శ్రీనివాస్, సచివాలయ కన్వీనర్లు కరుణాకర్, శ్రీనివాసనాయక్, సర్పంచులు రామిరెడ్డి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటి ముంగిటకే వైద్య సేవలు

గుమ్మఘట్ట: ఇంటి ముంగిటకే వైద్య సేవలు అందిస్తున్నట్లు గుమ్మఘట్ట పీహెచ్‌సీ వైద్యులు రమేష్, బాలాజీనాయక్ తెలిపారు. మండలంలోని కలుగోడు గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్షా కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రజల సంక్షేమంతో పాటు మెరుగైన,నాణ్యమైన వైద్య సేవలను విస్తృతంగా అందించాలనే ఉన్నత లక్ష్యంతో ఇంటి వద్దకే వైద్య సేవలను ఉచితంగా అందించేందుకు శ్రీకారం చుట్టారని తెలిపారు. నయాపైసా ఖర్చు లేకుండా పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మెరుగైన వైద్య చికిత్సలు ఉచితంగా అందించేందుకు ప్రభుత్వం కంకణం కట్టుకున్నట్లు వారు తెలిపారు. ప్రజలు ముందుకు వచ్చి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఆరోగ్యాలను కాపాడుకోవాలని కోరారు. గ్రామ వలంటీర్లు సర్వేను అత్యంత పకడ్బందీగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌ఓ మురళీధర్,పీహెచ్ఎన్ నాగరత్నాలు, సూపర్‌వైజర్ ఆదిబయమ్మ, ఏఎన్ఎం రాజమ్మ, ఎంఎల్‌హెచ్‌పీ లక్ష్మీ, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశావర్కర్లు, వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.


కూడేరు: మాట్లాడుతున్న ఎంపీపీ నారాయణరెడ్డి

సచివాలయం తనిఖీ

బ్రహ్మసముద్రం: మండల పరిధిలోని తీటకల్లు గ్రామ సచివాలయాన్ని ఈఓఆర్డీ వెంకటనాయుడు బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గ్రామ సచివాలయంలోని పలు రికార్డులను పరిశీలించారు. సచివాలయ ఉద్యోగులు బాధ్యతగా పని చేయాలని సూచించారు. పారదర్శకంగా పథకాలు అందించాలన్నారు.

ప్రత్యేక ఆధార్ కేంద్రాల ఏర్పాటు

గుమ్మఘట్ట: మండలంలోని పూలకుంట, కలుగోడు గ్రామాలలో ప్రత్యేక ఆధార్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు ఎంపీడీఓ నరసింహమూర్తి తెలిపారు. ఆధార్ సమస్యతో ఇబ్బందులు పడుతున్న లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ నెల 23 వరకూ ప్రత్యేక ఆధార్ కేంద్రాలు కొనసాగుతాయని చెప్పారు.

లైన్‌మెన్‌ను నియమించండి

కుందుర్పి: మండలంలోని జంబుగుంపల పంచాయతీకి శాశ్వత విద్యుత్ లైన్‌మెన్‌ను నియమించాలని వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ పాలాక్షి, ఎంపీపీ కమలమ్మ, మాజీ ఎంపీటీసీ సభ్యుడు తిప్పేస్వామి బుధవారం ఏఈ జయకృష్ణకు వినతిపత్రం అందజేశారు. ప్రస్తుతం ఔట్‌సోర్సింగ్ కింద తిప్పేస్వామి అనే వ్యక్తి పనిచేస్తున్నారని, 2 వేల విద్యుత్ కనెక్షన్లు ఉండటంతో ఇబ్బందులొస్తున్నాయని చెప్పారు. మరో లైన్‌మెన్‌ను నియమించాలని విన్నవించారు.

భూ సర్వే ప్రారంభం

కుందుర్పి: జగనన్న శాశ్వత భూహక్కు భూరక్ష కింద మండలంలోని జంబుగుంపల, అప్పిలేపల్లి రెవెన్యూ గ్రామాల్లో బుధవారం సర్వేలను ప్రారంభించినట్లు తహసీల్దార్ విజయకుమారి, భూసర్వే డిప్యూటీ తహసీల్దార్ కుళ్లాయప్ప తెలిపారు. రెండు రోజులుగా ఆ గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించి భూసర్వేల గురించి రైతులకు వివరించామన్నారు. పారదర్శకంగా సర్వేలు చేస్తున్నామని, రైతులు సహకరిస్తే యుద్ధప్రాదిపతికన సర్వే పూర్తి చేసి రైతులు శాశ్వత భూహక్కు పత్రాలు అందిస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ నాగరాజు, వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ పాలాక్షి, సచివాలయ మండల కన్వీనర్ రాము, సర్పంచ్ గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

'వైఎస్సార్ బీమా'తో భరోసా

రాయదుర్గం రూరల్: ఇంటి పెద్ద దిక్కు కోల్పోయిన పేద కుటుంబాలకు వైఎస్సార్ బీమా ఓ భరోసా నిస్తుందని గ్రామ సర్పంచ్ దురుగమ్మ, వైఎస్సార్సీపీ నాయకులు బసవరాజు, ఉలుగప్ప అన్నారు. మండలంలోని 74 ఉడేగోళం గ్రామంలో 18న చాకలి లింగారెడ్డి అనే వ్యక్తి గుండెపోటుతో మరణించారు. ఇంటి పెద్ద దిక్కును కోల్పోయి దీనావస్థలో ఉన్న ఆ కుటుంబానికి అంత్యక్రియల నిమిత్తం 18న తక్షణ సహాయం ద్వారా రూ.10 వేలు అందజేశారు. మిగిలిన సొమ్మును చెక్కు రూపంలో బుధవారం అందజేసినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ రామకృష్ణారెడ్డి, వైఎస్సార్సీపీ నాయకులు మహానంది, కూల్ డ్రింక్ అప్పాజి, పంచాయితీ కార్యదర్శి వేణుగోపాల్ రెడ్డి, సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ జిలాన్ భాష, వలంటీర్లు పాల్గొన్నారు.

పాఠశాల నిర్మాణానికి స్థలం ఇచ్చేందుకు దాతల పోటీ

కుందుర్పి: స్థానిక జ్యోతిరావు పూలే బాలుర గురుకుల పాఠశాల నిర్మాణానికి మంత్రి ఉషశ్రీచరణ్ చొరవతో ప్రభుత్వం నుంచి రూ.25 కోట్లు మంజూరు చేసింది. అయితే పాఠశాల నిర్మాణానికి 6 నుంచి 8ఎకరాల వరకు భూమి కేటాయించాల్సి ఉంది. పాఠశాల తమ పంచాయతీలో నిర్మిస్తే మరింత అభివృద్ధి చెందుతుందని భావించి పలువురు దాతలు భూమిని విరాళంగా ఇచ్చేందుకు ముందుకు వస్తున్నారు. అల్లాపురం–బసాపురం రహదారి పక్కన పెద్దోబిలేసు 5 ఎకరాలు, మాజీ జెడ్పీటీసీ సభ్యుడు రాజగోపాల్ మరో 1.50 ఎకరాలు ఇస్తున్నట్లు ప్రకటించి అందుకు సంబంధించిన డాక్యుమెంట్లను రెవెన్యూ అధికారులకు అందజేశారు. మరోపక్క ఎనుములదొడ్డి గ్రామస్తులు తమ గ్రామ పరిధిలో 10 ఎకరాల భూమి ఉందని ఇక్కడే పాఠశాల నిర్మించాలని విద్యాశాఖ అధికారులకు వినతి పత్రాలు అందించారు. పలు గ్రామాల్లో దాతలు స్థలాన్ని ఇచ్చేందుకు ముందుకు రావడంతో పాఠశాల ఎక్కడ నిర్మించాలో అధికారులు, ప్రజా ప్రతినిధులకు అర్థం కావడం లేదు.

నేడు గౌరసంద్ర మారెమ్మ విగ్రహ ప్రతిష్ట


గౌరసంద్ర మారెమ్మ నూతన విగ్రహాన్ని ఊరేగిస్తున్న దృశ్యం

బెళుగుప్ప: ఎర్రగుడి గ్రామంలోని గౌరసంద్ర మారెమ్మ ఆలయంలో గురువారం అమ్మవారి నూతన విగ్రహ ప్రతిష్ఠ, కలశం, సింహ, పాదాల ప్రతిష్ట నిర్వహిస్తున్నట్లు సర్పంచ్ ప్రకాష్‌రెడ్డి తెలిపారు. బుధవారం ఉదయం గోపూజ, పుణ్యాహవచనం, గణపతి, నవగ్రహ హోమం, యాగశాల ప్రవేశం నిర్వహించారు. అనంతరం ప్రత్యేకంగా అలంకరించిన వాహనంలో నూతన విగ్రహాలను పురవీధుల్లో వైభవంగా ఊరేగించారు.

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
రాయదుర్గం డివిజన్
9010470185, 9010006852, 9010223701